మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

సోమవారం MONDAY 16.10.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+16/12 Pages: 14+16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 112 ‖ వెల (Price) రూ.6.50 | విదియ

సోమవారం, సూర్యోదయం: 6-09, సూర్యాస్తమయం: 5-54. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం తిథి: విదియ రాత్రి 1-13. నక్షత్రం: స్వాతి రాత్రి 7-35 వరకు. వర్జ్యం: రాత్రి 1-25 నుంచి రాత్రి 3-04 వరకు. రాహుకాలం: ఉదయం 7-38 నుంచి ఉదయం 9-05 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-25 నుంచి పగలు 1-11 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-45 నుంచి పగలు 3-32. అమృతకాలం: ఉదయం 10-16 నుంచి పగలు 11-58 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

# సామాన్యుడి కోసం...కేసీఆర్ సంకల్పం

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టో విడుదల






### రైతుబంధు ఎకరానికి రూ.16,000

ప్రస్తుతం ఎకరానికి ప్రతి పంట సీజన్‌కు రూ.5000 చొప్పున ఏటా రైతుబంధు రూ.10,000 ఇస్తున్నారు. దీనిని రూ.16,000కు పెంచుతారు. మొదటి ఏడాది రూ.12,000కు పెంచి ఐదేండ్లలో క్రమంగా రూ.16,000కు చేర్చుతారు.



### పేద మహిళలకు నెలకు రూ.3000

'సౌభాగ్యలక్ష్మి' పేరుతో బీపీఎల్ కుటుంబాలకు చెందిన అర్హులైన మహిళలకు కొత్తగా నెలకు రూ.3000 గౌరవ భృతి ఇస్తారు. మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ భృతి లభిస్తుంది.



### రూ.400కే వంటగ్యాస్ సిలిండర్

కేంద్రం వంటగ్యాస్ ధరలు పెంచిన నేపథ్యంలో అర్హులైన పేద కుటుంబాలకు రూ.400కే వంటగ్యాస్ సిలిండర్ ఇస్తారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే దీనిని అమలు చేస్తారు. ఈ పథకం అక్రిడెటెడ్ జర్నలిస్టులకూ వర్తిస్తుంది.



### జర్నలిస్టులకు వైద్యబీమా

ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్నట్టుగానే జర్నలిస్టులకు కూడా వైద్య బీమా సౌకర్యం కల్పిస్తారు. రూ.15 లక్షల వరకు నగదు రహిత వైద్య బీమా వర్తింపజేస్తారు.

### కుటుంబానికి 'కేసీఆర్ బీమా' 5 లక్షలు

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పిస్తారు. తెల్లరేషన్ కార్డులున్న 93 లక్షల పేద కుటుంబాలకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రూ.5 లక్షల బీమా కల్పిస్తుంది. వచ్చే ఏడాది మార్చిలోనే 'కేసీఆర్ బీమా ప్రతి ఇంటికీ ధీమా' పేరుతో పథకాన్ని ప్రారంభిస్తారు. తెలంగాణలో 90 శాతం కుటుంబాలకు బీమా సౌకర్యం లభిస్తుంది. వచ్చే ఏడాది జూన్ నుంచి బీమా వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.



### కేసీఆర్ ఆరోగ్యరక్ష ద్వారా 15 లక్షలు

ప్రస్తుతం రూ.10 లక్షలుగా ఉన్న ఆరోగ్యశ్రీ బీమా గరిష్ఠ పరిమితిని రూ.15 లక్షలకు పెంచుతారు. 'కేసీఆర్ ఆరోగ్యరక్ష' పేరుతో అర్హులైన పౌరులందరికీ ఈ పథకాన్ని వర్తింపజేస్తారు.





### రేషన్‌పై సన్నబియ్యం

రేషన్‌కార్డులపై పేదలకు సన్నబియ్యం ఇచ్చేందుకు 'అన్నపూర్ణ' పథకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభిస్తుంది. వచ్చే ఏడాది ఏప్రిల్ – మే నుంచి రాష్ట్రంలోని పేదలందరికీ రేషన్ కార్డులపై సన్నబియ్యం పంపిణీ చేస్తారు.



### హైదరాబాద్‌లో డబుల్ బెడ్రూం ఇండ్లు మరో 1,00,000

హైదరాబాద్ నగరంలో పేదలకు మరో ఒక లక్ష డబుల్ బెడ్రూం ఇండ్లు ప్రభుత్వం నిర్మించి ఇస్తుంది. సొంత జాగలున్నవారికి ఇంటి నిర్మాణానికి గృహలక్ష్మి పథకాన్ని కొనసాగిస్తుంది. స్థలం లేనివారికి ప్రభుత్వమే జాగలు కేటాయిస్తుంది.

### ఆసరా పెన్షన్లు పెంపు 5016/-

ప్రస్తుతం దివ్యాంగులు మినహా ఇతరులకు ఇస్తున్న ఆసరా పెన్షన్ మొత్తాన్ని దశలవారీగా రూ.5,016కు పెంచుతారు. 2024 మార్చి తరువాత దీనిని రూ.3,000 చేస్తారు. ఏటా రూ.500 చొప్పున పెంచుకుంటూ ఐదేండ్లలో రూ.5,000 కు పెంచుతారు. దివ్యాంగుల పెన్షన్ ఇటీవలే ప్రభుత్వం రూ.4,016కు పెంచింది. దీన్ని రూ.6,000లకు పెంచుతారు. వచ్చే ఏడాది మార్చి తరువాత దివ్యాంగుల పెన్షన్‌ను రూ.5,000కు పెంచుతారు. ఏటా రూ.300 చొప్పున పెంచుకుంటూ ఐదేండ్లలో రూ.6,000కి తీసుకుపోతారు.



### స్వశక్తి మహిళా గ్రూపులకు భవనాలు

46 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్న స్వశక్తి మహిళా గ్రూపులకు దశలవారీగా సొంత భవనాల నిర్మాణం.



### ఉద్యోగుల పెన్షన్ స్కీమ్‌పై కమిటీ

ప్రభుత్వ ఉద్యోగులు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ స్థానంలో ఓల్డ్ పెన్షన్ స్కీమ్ కావాలని కోరుతున్నారు. దీనిపై ఆచరణాత్మక అధ్యయనం కోసం ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటుచేసి, ఆ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకొంటుంది.





### అగ్రవర్ణ పేదలకు గురుకులాలు

అగ్రవర్ణ పేదల కోసం ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున 119 గురుకులాలు (రెసిడెన్షియల్ స్కూల్స్)ను ఏర్పాటుచేస్తారు. ప్రస్తుతం ఉన్న గురుకుల జూనియర్ కాలేజీలన్నింటినీ డిగ్రీ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేస్తారు.

### అనాథలైన పిల్లల కోసం ప్రత్యేక పాలసీ

అనాథలైన పిల్లలకు 'ఆర్ఫన్ పాలసీ ఆఫ్ తెలంగాణ గవర్నమెంట్'ను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తుంది. వారిని స్టేట్ చిల్డ్రన్‌గా పరిగణిస్తూ ఆర్ఫన్ పాలసీని అమలుచేస్తారు.

### అసైన్డ్ భూములపై ఆంక్షల ఎత్తివేతకు చర్యలు

అసైన్డ్ భూములున్నవారి కోరిక మేరకు వాటిపై ఆంక్షలు ఎత్తివేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది. దీంతో భూ యజమానులు వాటిని అవసరం అయినప్పుడు విక్రయించుకొనేందుకు వీలు కలుగుతుంది.

### మైనార్టీ సంక్షేమాన్ని మరింత పెంపు

మైనార్టీల బడ్జెట్‌ను పెంచుతాం. 204 వరకు ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలను రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలుగా తీర్చిదిద్దుతారు.